

"నా తల్లి క్రిష్ణమ్మ
నడకలోనే వుంది
తెలుగు వయ్యారాల తీరు
తెలుసుకోండోయ్ తెలుగువారు.."

అంటూ మరీ గట్టిగా పాడుతున్న మా ప్రక్కింటి 'మర్ఫీ'నిసయితం డిఫీట్ చేస్తున్న "ఎవిటే ఆ నిలువుజీతం? గుమ్మం పట్టుకొని అలా వ్రేళ్లాడకపోతే, ఈ బియ్యం ముందేసుకు నేను ముసలిదాన్ని కూర్చున్నా నే కొస్తా ఏరరాదు" అన్న మా అమ్మమాటలు నా చెవుల్లో గింగురుమంటున్నాయ్.

"ఇంకెక్కడి సుశీల అత్తమ్మా! ఒంటిగంట కొవస్తూందిగా; ఆ ఆపద్బాంధవుడు వచ్చి ఉత్తరం అందిచ్చేవరకూ మన లోకములో ఉంటుందా? పోన్లేపాపం! నే నేరుతున్నాగా!" అని మా వదిన వేళాకోళం కలిసిన సానుభూతివాక్యాలను పలికింది.

నాకు ఛర్రుమంది. "నే నేం పోస్టుకోసం వెయిట్ చెయ్యడం లేదు" అంటూ బియ్యం ఏరడానికి కూర్చున్నాను. ఏరుతున్నానన్న మాటే కాని, దృష్టిఅంతా వీధి ప్రక్కనే వుంది. బెడ్డలు ఏరి పారవేయడానికి బదులు బియ్యమే ఏరి పారేశాను!

వదిన గమనించింది కాబోలు, "తల్లీ నీవు ఏరినంత పుణ్యం! బియ్యం కొస్తా పారవేయకు! వెళ్ళి గేట్ కీపర్ పని చేయి" అంది.

నేను కోపంతో ఏదో అనబోయేసరికి "పోస్ట్"అంటూపోస్టుమాన్ వచ్చాడు. ఇంతసేపూవున్న బింకం, సిగ్గు, కోపంఏమయ్యాయో! ఒక్క పరుగున గేటుకేసి పరువెత్తాను. వాడు నావంక ఒక జాలి చూపు చూచి, ఓ ఎలక్ట్రిక్ బిల్లు అందించాడు!!

బిక్క మొహంతో ఇంట్లోకి వస్తుంటే అమ్మ "ఏమే! మీ ఆయన ఏం రాశారు?" అంది.

"ఉండండి అత్తమ్మా. ఓ నాలుగు మార్లయినా చదివి ఆ తరువాత ఆ... ఏం రాయలేదు. అంతా బాగున్నారట- అంతే, అని తనే అనదూ?" అని వెక్కిరింపుగా అంది వదిన.

ఆ బిల్లును మెల్లిగా జారవిడిచి, మేడ మీదికి తుర్రుమన్నాను.

"... నీవు తిరుగు టపా అంపలేదే, సిరిసిరి మువ్వా..." అంటూ ప్రక్కింటి రేడియో అల్లరిపాటలు పాడుతూంది. అసలేమండుతున్న నాహృదయంలో మరి కొస్తా ఆజ్యం పోసినట్లనిపించింది! దిండులో తలదాచుకున్నాను. ఏమిటేవిటో ఆలోచనలు సుడిగుండాల్లా నా తలలో తిరుగుతున్నాయ్. రోజు తప్పకుండా మావారి దగ్గరనించిఉత్తరం వచ్చేదే, మరి ఈవేళ రాలేదేంటి? ఎక్కువ పేజీలు వ్రాయకపోయినా ఒక చిన్న ముక్కయినా రాసారుగదా! ఎవరైనా స్నేహితులువచ్చి తీరుబడిలేకపోయిందేమో? మొన్ననంగా మొన్న నాస్నేహితులు ముసురువస్తే నేనెలాగో విలుమాచుకొని నాలుగు పేజీల ఉత్తరం వ్రాయలేదూ! వీరింతే... "ఆ ఆరేపు రాద్దాంలే" అనుకొని వుంటారు వారికేం. మహారాజులాగ బయట తిరుగుతూంటారు.

నేనేగా ఎటూగాక ఇంట్లోపడి ఏడ్చేది—

నాతలగడ తడిసి ముద్దయింది! వీరు ఊరికెళ్ళేటప్పుడు నేనెప్పుడూ ఏడవనని మాటిచ్చాను. ఛీ... మరి ఏమిటిల్లా ఏడుస్తున్నానని నాకే అనిపించింది. ఎడిచేందుకు కూడా నా కధికారం లేదా!

మావదిన, "అన్నం తిందువుకాని రావే సుశీ!" అంటూ పిలిచింది. వెళ్ళి కంచం ముందు కూర్చున్నాను. ఆయన కిష్టమయిన బంగాళాదుంపకూర కంచంలోపడింది. దానికేసిచూస్తూ అలాగే వుండిపోయాను అన్నం కలుపుకోవడంకూడా మరిచిపోయి! ఇంతలోకి వదిన, "ఒకరోజు ఉత్తరం రాలేదని అంతగా బెంగపడుతున్నావే; ఈమాటు మా తమ్ముడు వస్తే, బాగా చెప్తానులే. అన్నం తిను" అని బుజ్జగిస్తున్నట్లు ఎగతాళి చేసింది!

ఇంతలో గేటువద్ద సైకిల్ బెల్ 'టింగ్' మంది. మా 'ప్రభు' ఎదురెళ్ళి, ఏంటో తెస్తున్నాడు "అక్కయ్యా మరి, మరి... నీకో జాబొచ్చిందే...ఇదుగో నే!" అని నాముందు జారవిడిచి పరుగు తీశాడు.

"నీకోసమే నే జీవించునది..." అనే సినిమాపాట వినిపిస్తూంది! ★



'పూలకోసం'
—ఫొటో: జె. రామకృష్ణశాస్త్రి, సాగర్.]


నెరసిన వెంట్రుకల ఔషధం

రంగు పూయ నక్కరలేదు. ఆయుర్వేద చికిత్స, తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమై యుండిన రూ. 3/50 మధ్య రకమై యుండిన రూ. 5/- పూర్తిగా యుండిన రూ. 7/-
3 Phials at a time Rs. 9; 12 & 18;
గమనిక :— ఇది మెదడుకు కంటికి పోషణ నిచ్చు ఔషధము.

**Viswakalyan Oushadhalaya,**
P. O. Katrisarai, Gaya.




మరియు హైదరాబాదు.